

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 6 నవంబర్ 2024    8 పేజీలు







# తెలంగాణ పోరాటాలకు పురిటి గడ్డ

2లో

**సూర్య, మోర్తాడ్**

మోర్తాడ్ అంటేనే పోరాటాలకు పురిటి గడ్డ. కాకతీయుల కాలం నుండి నిన్నటి తెలంగాణ పోరు దాకా అలుపెరుగని పోరాట చరిత్ర ను లీకించుకుంది. నిజాం పరిపాలన లో జరిగిన తెలంగాణ పోరాటానికి మోర్తాడ్ ఒక కేంద్ర బిందువుగా నిలిచింది. ఈ ప్రాంతం నుండే ఎన్నో పోరాటాలకు వ్యూహరచన చేసినట్లు చరిత్ర చెపుతుంది. ఎందరో పోరాట యోధులను అక్కున చేర్చుకుంది. రజాకార్లకు ఉద్యమ సమయం లో చుక్కలు చూపించిన ఘనచరిత్ర మోర్తాడ్ కు ఉంది. కాకతీయుల మహారాణి అయిన రాణిరుద్రమదేవి కి ఈ ప్రాంతం సామాంత రాజ్యాంగ ఉండేదని చరిత్ర చెపుతోంది. నిజాం పరిపాలనలో ఆనాటి రజాకార్ల అరాచకత్వలకు వెతిరేకంగా పోరాటాలకు మోర్తాడ్ ఊపిరిపోసిందని పెద్దలు ఇప్పటికి చెపుతుంటారు.

# సర్వే పక్కాగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**



బుధవారం 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున తాడ్వాయి మండల కేంద్రం, కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టే సర్వే పక్కాగా ఉండాలని, ఏ ఒక్క ఇల్లు , వ్యక్తి కూడా తప్పిపోకుండ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం జారీచేసిన బుక్లెట్స్ ఆధారంగా గణన చేపట్టాలని తెలిపారు. ఇప్పటికే ఎన్యుమరేటర్ ల నియామకాలు పూర్తిచేయడం జరిగిందని, ప్రతీ మండల కేంద్రం, మున్సిపల్ కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇవ్వడం జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో చేపట్టే సర్వే తప్పులు లేకుండా పూర్తి సమాచారంతో సేకరణ జరగాలని అన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ముందే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, ఆయా మండల తహసీల్దార్, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

**సూర్య రాజంపేట**



ఆరుగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలోని కొండాపూర్ గుండారం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ సందర్శించారు. ఈ సందర్భనలో రైతుల నుండి ఎంతమంది ధాన్యం విక్రయించారో, ఎంత మోతాదులో కొనుగోలు జరిగినదీ వివరాలు అడిగి తెలుసుకున్నారు.అధికారి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, మిల్లుల నుండి ట్రక్ చిట్స్ తెచ్చి ట్యాబ్ ఎంట్రీలను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఇలాంటి చర్యలు రైతులకు మరింత మద్దతు కల్పించేలా ఉంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రాజంపేట మండల తహసీల్దార్, ఏసీసో, డీటీ, మానిటరింగ్ అధికారి, ఏవో, సీఈఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

# తూకంలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా చూడాలి

## - ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య,లింగంపేట్**



ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం లింగంపేట్, మెంగారం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాటాడాతూ తూకంలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా (మిగతా 2లో)


# విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**నిజామాబాద్ జిల్లా**

◆డిచ్ పల్లి ◆సిరికొండ ◆ధర్పల్లి ◆నిజామాబాద్ ( సౌత్ ) ◆నిజామాబాద్ ( నార్త్ )
◆నిజామాబాద్ రూరల్ ఆర్.సి. ◆నిజామాబాద్ అర్బన్ ఆర్.సి. ◆ఇందల్వాయి
◆బాల్కొండ మండలం ◆నందిపేట్ ◆వేల్పూర్ ◆బాల్కొండ ఆర్.సి. ◆జక్రాన్‌పల్లి
◆ఎర్గట్ల ◆ముప్కాల్ ◆డొంకోశ్వర్ ◆ఆలూర్ ◆వర్ని ◆రుద్రూర్
◆చందూర్ ◆మోస్రా ◆సలూర ◆పోతంగల్

**కామారెడ్డి జిల్లా**

◆బిచ్కుంద ◆జుక్కల్ మండలం◆మద్నూర్ ◆నిజాంసాగర్
◆పిట్లం ◆నసరుల్లాబాద్ ◆పెద్ద కొడపగల్ ◆డోంగ్లీ ◆మహమ్మద్‌నగర్
◆కామారెడ్డి మండలం ◆దోమకొండ
◆రామారెడ్డి ◆తాడ్వాయి◆పాల్వంచ ◆ఎల్లారెడ్డి రూరల్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి,
2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

ఆసక్తి గలవారు సంప్రదించగలరు

సెల్: 72070 10600, 98491 10524

# మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

## - కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలి

**సూర్య, నిజామాబాద్**




మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని, కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 13కార్పొరేషన్లలో 128మున్సిపాలిటీలలో సుమారు 60వేల మంది కార్మికులు శానిటేషన్, ఇతర పనులు చేస్తున్నారన్నారు. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు నెలకు 21వేలు, ఇతర అలివేన్సులు 05 వేలు మొత్తం కలిపి 26వేలు చెల్లిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీలో నెలకు 19వేలు ఇస్తూ రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలలో కేవలం 15,600మాత్రమే చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులను సత్కరిస్తూ శాలువాలు కప్పి పొగడ్తల్లో ముంచెత్తారే తప్పా, జీతాలు పెంచలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికులకు నెలకు 26 వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులపై అధికారులు తరచూ వేధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల దగ్గర వసూళ్లకు పాల్పడుతూ ఉండడం సిగ్గుచేటన్నారు. కార్మికులపై అధికారుల వేధింపులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఇస్తున్న యూనిఫామ్, బట్టలు చెప్పులు, నూనెలు ఇతర రక్షణ పరికరాలు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా అందివాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఎన్.ఎం.ఆర్ కార్మికులకు పేస్కేల్ అమలు చేయాలని, ఇందిరమ్మ, రాజీవ్ గృహకల్ప ఇళ్ల కేటాయింపులో మున్సిపల్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కే. శివకుమార్, నాగరాజు, శంకరయ్య, కిరణ్, గంగాధర్, శాంతి కుమార్, సైదులు, లక్ష్మి, రజిని, రవికుమార్, నరేష్ నవీన్, వెంకటి లక్ష్మీ సుశీల మమత, రమేష్, ప్రశాంత్, లక్ష్మి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం

**సూర్య ఎడపల్లి**



ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఓ యువకుడు అదృష్టమైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జైతపూర్ గ్రామానికి చెందిన సత్య సాయి (19) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడని సోమవారం సాయంత్రం ఇంట్లో నుండి బయటకు వెళ్లి, ఇప్పటివరకు తిరిగి రాలేదని బంధువులు మిత్రుల దగ్గర వెతికి నా ఆచూకీలాభించలేదని, తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయబడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## లింగ నిర్ధారణకు ప్రోత్సహిస్తే చట్టపరమైన చర్యలు

### - ఆరోగ్యకేంద్రం వైద్యురాలు హిమబిందు

**సూర్య, లింగంపేట్**



లింగ నిర్ధారణకు ప్రోత్సహించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని లింగంపేట్ ఆరోగ్యకేంద్రం వైద్యురాలు హిమబిందు అన్నారు. ఆమె మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశ డే మీటింగ్ నిర్వహించి ఆశ కార్యకర్థలకు, వైద్య సిబ్బందికి భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలను కనడం పట్ల సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు.గ్రామాల్లో స్రీలు లింగ నిర్ధారణ,అబార్షన్లు చేసుకోకుండా చూడాలన్నారు.లింగ నిర్ధారణ అడ్డుకొని చట్టవిరుద్ధమని సూచిస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ఉండాలని వారికి మనో ధైర్యం కల్పించాలన్నారు.లింగ నిర్ధారణకు ప్రోత్సహిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు.లింగ నిర్ధారణ ఏ గ్రామంలో జరిగితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఫరీదా, చంద్రకళ, యాదగిరి,వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా ఆలయాల్లో దీపోత్సవాలు

**సూర్య, బోధన్**



కార్తీక మాసం పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోనీ చక్రేశ్వర శివాలయంలో, మారుతి మందిరంలో సోమవారం సాయంత్రం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆకాశదీపోత్సవం లో పాల్గొంటూ, ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగిస్తున్నారు. దేవాదాయ ధర్మా శాఖ ఆదేశానుసారం ఆలయాల్లో ఆలయ నిర్వాహకులు దీపజ్యోతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి దీపాలను వెలిగిస్తూ అర్చకులకు దీపదానం, సాహిత్యాలను సమర్పించుకుంటున్నారు. ఇట్టి సందర్భంగా ఆలయాల ప్రధానార్చకులు గణేష్ మహరాజ్, ప్రవీణ్ మహారాజ్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ హరికాంత్ చారి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆలయల ఈవో శ్రీరామ్ రవీందర్ గుప్తా, ప్రధాన అర్చకులు, అర్చకులు మహేష్ పాఠక్, శివ కుమార్, ఆలయ పాలకమండలి, ఆలయ సిబ్బంది సుధాకర్ చంద్రకళ పట్టణ ప్రముఖులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్మికుడికి ఆర్థిక సహాయ అందజేత

**సూర్య కమ్మర్పల్లి**

కమ్మర్పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో విద్యుత్ షాక్ ప్రమాదానికి గురై గాయపడిన గ్రామ పంచాయతీ కార్మికుడికి 2006-7 బ్యాచ్ వాళ్ళు విషయం తెలుకున్నాక వారిది నిరుపేద కుటుంబం అందులో గ్రామానికి సేవ చేసే కార్మికుడు అని అందరు మంచి ఆలోచన విధానం చేసి బ్యాచ్ వాళ్ళు అందరు కలిసి తల కొన్ని డబ్బులు పోగు చేసి అతని కుటుంబనికి ఆర్థిక సహాయం అక్షరాల పదిహేను వెయ్యిలు (15000) రూపాయలు వారి కుటుంబానికి స్వయంగా ఇంటికి వెళ్లి సహాయాన్ని అందజేశారు.అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యన్ని చెప్పరు, కుటుంబ సభ్యులు కూడా ఆర్థిక సహాయాన్ని మీరు చేసిన మేలును ఎప్పటికి మర్చిపోము అని కృతజ్ఞతలు తెలపడం జరిగింది.మీరు చేసిన ఆర్థిక సహాయం గ్రామంలోని ఉన్న ఇతర యూత్ వాళ్ళకు సహాయం చేసే ఆలోచన విధానం మేలుకొల్పేలా చక్కటి ఆలోచన విధంగా ఉందని ఆనంద వ్యక్తం చేశారు.



## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,డిఆర్డిఓ సాయ గౌడ్ సందర్శించారు.మండలంలోని బాబాపూర్, బడా భీంగల్,చెంగల్,పల్లికొండ కేంద్రాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు.వరి ధాన్యం 17%లోపు తేమ తీసుకురావాలని ఏ గ్రేడ్ ధాన్యానికి దొడ్డు రకానికి 2320, సన్నాళ్లకు 2320తో పాటు అదనంగా 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని రైతులకు తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు.రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటనే లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షబ్బీర్,అగ్రికల్చర్ ఏవో వంశీకృష్ణ,ఏ ఈ ఓ భార్గవ్,ఐకెపి ఎపిఎం రవీందర్,సర్ఫ్ అధికారులు కుంట శ్రీనివాస్,పురాస్తు నరేష్,రఘుపతి సాయిలు,వివో లావణ్య, కాంగ్రెస్ నాయకులు బొదిరె స్వామి,రమేష్,గోపాల్ నాయక్, నాగేంద్రబాబు,సురేష్, చిన్నారెడ్డి,మురళి, జుబెర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 8, 9, 10 వార్డ్ పరిధిలో సిసి రోడ్లను మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మంగళవారం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు అనంతరం సిసి రోడ్డు పనులను నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలకంఠం, శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు నునుగొండ శ్రీనివాస్ , సంఘని పోచయ్య , మంచిర్యాల విద్యాసాగర్, సుభాష్ అప్ప , గాదెతిరుపతి, ఆశిలి అశోక్ లతో పాటు ఆయా కాలనీవాసులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, నర్సింగ్ రావు, పడిగెల గోవర్ధన్ కాంట్రపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, మూఢ నమ్మకాలపై కళాబృందంతో అవగాహన

**సూర్య రెంజల్**



విద్యార్థులు సైబర్ నేరాలు, మూఢనమ్మకాల పై అవగాహన కలిగి ఉండేందుకు పోలీసుల కళాబృందం చేత అవగాహన కల్పించినట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. రెంజల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కాలంలో జరుగుతున్నటువంటి సైబర్ నేరాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి తల్లిదండ్రులకు సూచనలను చేపట్టాలన్నారు. మూఢనమ్మకాలను కూడా నమ్మవద్దని అపోహాలకు గురికా వద్దన్నారు. ముఖ్యంగా ఫోన్ కు ఓటీపీలు చెప్పమని, మీ కొడుకులు బంధువులు తప్పు చేశారని పోలీసులమని చెప్పుతూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, ఇటువంటి విషయాలపై తల్లిదండ్రులకు కూడా విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పిఆర్టియు ప్రధాన కార్యదర్శి కిషోర్, వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి, పోలీస్ కళాబృందం నిర్వాకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని-విద్యార్థులు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులపై సమావేశం

**సూర్య రెంజల్**




రాబోయే వేసవికాలంలో ఉపాధి కూలీలకు నిర్వహించే పనులపై సమావేశాన్ని నిర్వహించినట్లు ఉపాధి హామీ ఏపీఓ రమణ తెలిపారు. మంగళవారం రెంజల్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉపాధి కూలీలతో గ్రామస్థాయి సమావేశాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఉపాధిహామీ కూలీలకు నిర్వహించే పనులపై గ్రామంలో కాలనీలలో ఉన్నటువంటి పనులను గుర్తించడం జరిగిందని, వాటిని ఉపాధి కూలీల ద్వారా చేయించడం జరుగుతుందని సమావేశంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ తెలిపారు. కూలీలకు పనికి తగిన వేతనం వచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్రావు, క్షేత్ర సహాయకులు శోభన్, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామస్తులు, ఉపాధి కూలీలు ఉన్నాం

# రైతులకు సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలి

## - ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## - తాండూర్ లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య, నాగిరెడ్డి పేట్**



ఖరీఫ్‌లో రైతులు పండించిన వరి ధాన్యం సేకరణను వేగవంతంగా చేపడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించి కాంటా వేయాలని, బస్తాల్లో నింపిన ధాన్యంను కెటాయించిన సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు సంబంధించిన వరి ధాన్యం సేకరణ, బ్యాంకు ఖాతా, తదితర వివరాలను ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు. రైతులకు రెండు, మూడు రోజుల్లో డబ్బులు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి కలెక్టర్ శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన తాండూర్ గ్రామంలో గల అతి ప్రసిద్ధ ఆలయమైన త్రిలింగేశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకతీయుల నాటి పురాతన ఆలయానికి సంబంధించిన వివరాలను ఆలయ నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జీ జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి రాంమోహన్, మండల ప్రత్యేక అధికారి రత్నం, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ ప్రభాకర్ చారి, తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, మాల్తుమ్మెద సోసైటీ మాజీ అధ్యక్షులు రామచందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు సంజీవులు, మునిగేపల్లి సంగయ్య, బెస్త సాయిలు, ఫారూక్, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ షాప్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండలంలోని గోలి లింగాల గ్రామంలో 6 వ నెంబర్ రేషన్ దుకాణాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, మంగళవారం ప్రారంభిం చారు. నూతన రేషన్ డీలర్ల నియామకాల్లో భాగంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన సిద్ధి రామ గౌడ్ కు రేషన్ దుకాణాన్ని కేటాయించారు. దీంతో మంగళవారం నుండి ఆయన రేషన్ దుకాణాన్ని నిర్వహిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, శ్రీరామ్ గౌడ్, కిషన్, నారాయణ, కుమార్, సత్తయ్య, సలీం, రామస్వామి, మస్తాన్, సంతు, అశోక్ గౌడ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమగ్ర సర్వేను ఇంటింటా పక్కాగా నిర్వహించాలి

### - స్టేట్ రిసోర్స్ పర్సన్ సురేందర్

**సూర్య, లింగంపేట్**



సమగ్ర కుటుంబ సర్వేను ఇంటింటా పక్కగా నిర్వహించాలని స్టేట్ రిసోర్స్ పర్సన్ సురేందర్ అధికారులకు ఆదేశించారు. ఆయన మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో కుటుంబ సమగ్ర సర్వేపై ఎన్యుమీనేటర్స్ కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్యుమీనేటర్స్ డోర్ టు డోర్ కుటుంబ సర్వేను నిర్వహింస్తు కుటుంబ వివరాలు సేకరించాలని పేర్కొన్నారు. నేటి నుండి 8 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహించాలన్నారు. సర్వేకు వచ్చిన అధికారులకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్,ఎంపీఓ మలహరి, ఎంఈఓ షౌకత్ అలీ,ఐసిడిఎస్ సూపర్ వైజర్లు లత,హారతి,వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## లింగంపేటలో బిజెపి సభ్యత్వ నమోదు

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో మంగళవారం పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఎంతో మంది యువత భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపాతానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకుడు క్రాంతి కుమార్,రమేష్,రాందాస్,బిజెపి కార్యకర్తలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేపై ఎన్యూమరేటర్స్ సూపర్ వైజర్స్ శిక్షణ కార్యక్రమం

**సూర్య నాగిరెడ్డిపేట్**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అంశాలపై ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహణపై మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యూమరేటర్స్ సూపర్వైజర్ లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఓ స్వాతి మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి 150 గృహాలకు ఒక ఎన్యుమరేషన్ బ్లాకుగా పరిగణించాలన్నారు. ప్రతి ఎన్యుమరేషన్ బ్లాకుకు ఒక ఎన్యుమరేటర్ అధికారి బాధ్యుడిగా ఉంటారని, కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి కుటుంబానికి సంబంధించి నిర్దేశించిన అన్ని వివరాలను సేకరించాలని ఆదేశించారు. సేకరించిన అన్ని వివరాలు ఖచ్చితత్వంతో ఉండాలన్నారు. ఎన్యుమరేటర్ సూపర్వైజర్లు, నిర్వహించిన సర్వేలోని 10 శాతం వివరాలను ర్యాండంగా తనిఖీ చేయాలని, సర్వే సమయంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినా పైఅధికారులకు సమాచారం తెలియజేయాలనీ సూచించారు. అనంతరం ఎన్యుమరేటర్ సూపర్వైజర్లు లకు శిక్షణను ఇచ్చి సర్వేకు సంబంధించి వివరాల నమోదులో సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని రత్నం, ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఎంఈఓ భాస్కర్ రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

## బాలుర బీసీ వసతి గృహంలో వైద్య శిబిరం

**సూర్య మాచారెడ్డి**



మాచారెడ్డి మండల కేంద్రంలోని బాలుర బీసీ వసతి గృహంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆదర్శ్ మాట్లా డుతూ విద్యా ర్థులకు ఆరోగ్యం పరీక్షలు నిర్వహించి జ్వర బాధితులకు మందులు అందజేశామని వాతావరణం మార్పు జరిగిన కారణంగా జాగ్రత్తలు వహించాలని విద్యార్థులకు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వైవి రావు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ

**సూర్య రెంజల్**



మండల అభివృద్ధి ఇంచార్జ్ అధికారిక హెచ్ శ్రీనివాస్ బాధ్యతలను స్వీకరించారు. ఈనెల రెండవ తేదీ నుండి మండల అభివృద్ధి అధికారిగా ఉన్నటువంటి వెంకటేష్ జాదవ్ గారు సెలవు పై వెళ్లడంతో ఆయన స్థానంలో ఇంచార్జ్ ఎంపీడీవో గా సూపరింటెంట్ శ్రీనివాస్ కు బాధ్యతలను స్వీకరించాలని ఉన్నత అధికారులు ఆదేశాలు, ఉత్తర్వులను జారీ చేయడంతో మంగళవారం బాధ్యతలను చేపట్టారు. మండలంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

## బిజెపి పార్టీ ఆదేశల మేరకు సభ్యత్వ నమోదు

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి బిజెపి పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ లింగరావు, జిల్లా ప్రధానకార్యదర్శి రవిందర్ రావు 100 తో సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేసిన వారికి క్రియాశీల సభ్యత్వం ఇవ్వడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బతిని దేవేందర్, మర్రి బాలకిషన్, సభ్యత్వ నమోదులో అసెంబ్లీ కో కన్వీనర్ ప్యాలల రాములు, పట్టణ అధ్యక్షులు సతీష్, పట్టణ ప్రధానకార్యదర్శి రాజేష్. మండల అధ్యక్షులు నర్సింలు .ఐటీ సెల్ గజనంద్, కార్యకర్తలు పండరీ, శ్రీను, గణేష్ ,నరేష్ పాల్గొన్నారు.

## విజయ డైరీ మిల్క్ సొసైటీ నూతన కార్యవర్గ కమిటీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామంలో విజయ డైరీ మిల్క్ సొసైటీ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో సావు సాని రాజిరెడ్డి విజయ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షుడిగా, డైరెక్టర్లుగా కుమ్మరి పాండరి, సావు సాని నరసింహారెడ్డి, గంగిరెడ్డి, ఉండి ఆంజనేయులు, సావు సాని మధుసూదన్ రెడ్డి, సావు సాని బాల్ రెడ్డి, కుర్ర నారాయణ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు సావు సాని రాజిరెడ్డి డైరెక్టర్లు గ్రామ పెద్దలకు, పాడి రైతులకు, డైరీ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతూ, విజయ డైరీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.

## ఆశా కార్యకర్తలకు ఆరోగ్య రిజిస్టర్ల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఆశా డేను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జి వైద్యురాలు దివ్య మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది మద్యం, మత్తు పానీయాలు, ధూమపానం తదితర అంశాలపై ప్రజలలో చైతన్యం కలిగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో 100% సుఖప్రసవాలు అయ్యేవిధంగా ప్రతి గర్భిణికి, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రసవాలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండల ఆశా కార్యకర్తలకు సంబంధించిన ఆరోగ్య రిజిస్టర్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సూపర్వైజర్ రాజమణి, ఏఎన్ఎం హేమలత, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి షబ్బీర్ అలీ ఫౌండేషన్ చేయూత

**సూర్య బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన బండారి భాగయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. భాగయ్య కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విషయాన్ని షబ్బీర్ అలీ ఫౌండేషన్ సభ్యులకు తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన షబ్బీర్ అలీ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు 50 కేజీల సన్న బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గన్నమనేని నర్సింగ్ రావు, ఎన్ ఎస్ యు ఐ మండలాధ్యక్షుడు కమ్మరి అశోక్, నాయకులు గాల్ రెడ్డి,నరసింహారెడ్డి, రాధారం భూపతి, బండారి రాజు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## సామాజిక ఆర్థిక కుల గణనకు సర్వం సిద్ధం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక, ఆర్థిక కులగణనకు మండలంలో సర్వం సిద్ధమైంది. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వెంకటరమణ, మోహన లు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమగ్ర సర్వే ఫారంలో ఉన్న విషయాలను పకడ్బందీగా నింపాలన్నారు. మండలంలో మొత్తం 15,114 ఇండ్లు ఉన్నాయని, వారిని సర్వే చేసేందుకు పదిమంది సూపర్వైజర్లను, 104 మంది ఎన్యుమరెటర్లను ఎంపిక చేసినట్లు వారికి కేటాయించిన గ్రామాలలో వారు సర్వే నిర్వహిస్తారని, ప్రజలందరూ సామాజిక ఆర్థిక సర్వేకు ఇంటికి వచ్చే అధికార్లకు సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, మండల ప్రత్యేక అధికారిని రజిత, అధికారులు ఇరిగేషన్ డిఈ ఆనందం, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.